GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శనివారం-జనవరి 20-2024 పేజీలు : 3

డిజిటల్ మీడియాలో అగ్రగామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

విలేకరులు కావలెను.

Regd. No. 100/20


అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

# బీఆర్ఎస్ సిట్టింగ్‌లకే... మళ్లీ సీటు ఇస్తుందా



- ప్రత్యామ్నయంపై అధిష్టానం దృష్టి
- పాలమూరు జిల్లా అభ్యర్థుల మార్పు అవకాశం
- కాంగ్రెస్, బీజేపీ కి ప్రతిష్టాత్మకం

**టి మీడియా, జనవరి 19,వనపర్తిబ్యూరో :** పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్రంలోని పార్టీలన్నీ పోటీకి సిద్ధమవుతున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రెండు స్థానాలకు ప్రధాన పార్టీల నేతలు బరిలో నిలిచేందుకు రెఢీ అయ్యారు. ఇప్పటికే టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్‌లకే మళ్లీ సీటు ఇస్తుందా? లేక అభ్యర్థులను మార్చుతారా అన్న సస్పెన్స్ కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో ఖంగుతిన్న ఉమ్మడి పాలమూరు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 14స్థానాల్లో గులాబీ పార్టీ గెలిచింది కేవలం రెండు స్థానాలు మాత్రమే. అందులో మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అయితే, ఒక్క అసెంబ్లీ సీటు కూడా గెలుచుకోలేదు. ఈ నేపథ్యంలో దారుణ ఓటమి నుంచి కోలుకుని పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు భావిస్తున్నారు.

**పాలమూరు జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, బీజేపీ:**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీ పాలమూరు జిల్లాలోని ఎంపీ స్థానాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. దీంతో ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై బీఆర్ఎస్ పార్టీలో విస్తృత చర్చ నడుస్తోంది. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నాడు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడం, రెండు పార్లమెంట్ సెగ్మెంట్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉండడంతో విజయం నల్లేరు మీద నడకే అయ్యింది. మహబూబ్ నగర్ ఎంపీగా మన్నే శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీగా పోతుగంటి రాములు విజయం సాధించారు. ఇరువురు ఎంపీలు మెతక వైఖరి ఇతర కారణాలతో అటూ నియోజకవర్గంలో, ఇటూ అధిష్టానం మెప్పును సాధించడంలో ఆశించిన స్థాయిలో విజయవంతం కాలేకపోయారు.

**ప్రత్యామ్నయంపై అధిష్టానం దృష్టి**
ఈ నేపథ్యంలో మహబూబ్ నగర్ ప్రస్తుత ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు మళ్లీ పోటీ చేస్తారా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలకు బలమైన అభ్యర్థులను బరిలో దించాలనే యోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు నేతల కోసం కసరత్తు చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిన ఆల వేంకటేశ్వర్ రెడ్డిని మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేయాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీపై ఆల అసక్తి చూపలేదని తెలిసింది. బీఆర్ఎస్ అధిష్టానం పరిగణలో మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజేందర్ రెడ్డిలు సైతం ఉన్నట్లు తెలుస్తోంది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోనూ సిట్టింగ్ ఎంపీ రాములును మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పార్లమెంట్ ఎస్సీ రిజర్వ్డ్ కావడంతో బీఆర్ఎస్ అధిష్టానం ఆచితూచి అడుగులు వేస్తోంది. ప్రముఖ ప్రజా గాయకుడు, రచయిత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్నను బరిలో దింపుతారని పార్టీలో చర్చ నడుస్తోంది. అయితే ఇదే స్థానం నుంచి పోటీ చేసేందుకు మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం.మొత్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. ఇందులో భాగంగా బలమైన అభ్యర్థులను బరిలో దింపి సత్తా చాటాలనే ప్రయత్నంలో సిట్టింగ్ ల సీట్లు ఉంటాయా. ఊడతాయా అంటూ గులాబీ పార్టీలో చర్చ నడుస్తోంది.



## మరణం లేని మహానేత అంబేడ్కర్

### ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

**టీ మీడియా, జనవరి 19, విజయవాడ:** సామాజిక చైతన్యాలవాడగా విజయవాడ కనిపిస్తోందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన సామాజిక సమతా భారీ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. అంబేడ్కర్ విగ్రహం స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్.. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ అంటే అమెరికా గుర్తొస్తుందని సీఎం వెల్లడించారు. ఇక స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ అంటే ఏపీ గుర్తుకు వస్తుందన్నారు. ఈ విగ్రహం పేదల హక్కులకు, రాజ్యాంగ హక్కులకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. దళిత వర్గాలకు బలహీన వర్గాలకు అంబేడ్కర్ గొంతుకగా నిలిచారని.. మరణం లేని మహానేత అంబేడ్కర్ అంటూ సీఎం జగన్ వ్యాఖ్యానించారుఅంటరానితనంపై తీవ్రంగా స్పందించారు. "అంటరానితనం తన రూపం మార్చుకుందని.. పేదలను దూరంగా ఉంచడం మాత్రమే అంటరానితనం కాదన్నారు. పేదవారు ఇంగ్లీష్ మీడియం చదవొద్దని కోరుకోవడం కూడా అంటరానితనమేనన్నారు. పేదలు తెలుగు మీడియంలోనే చదవాలనడం వివక్ష కాదా? అంటూ ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పేద కులాల వారు ఎప్పటికీ తమ సేవకులుగానే ఉండాలంట అంటూ తీవ్రంగా మండిపడ్డారు. పేదలు ప్రయాణించే ఆర్టీసీని కూడా నిర్వీర్యం చేయాలనుకున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు ఆత్మగౌరవంతో బతకొద్దని పెత్తందారు కోరుకుంటున్నారని.. పథకాల అమలులో కూడా వివక్ష చూపడం అంటరానితనమేనన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం అని చెప్పడానికి గర్వపడుతున్నానని సీఎం జగన్ వెల్లడించారు.

దళితులకు చంద్రబాబు సెంటు భూమి ఇవ్వలేదని సీఎం జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు అంబేడ్కర్ విగ్రహాన్ని నిర్మించింది లేదని.. దళిత, బలహీన వర్గాలపై చంద్రబాబుకు ప్రేమే లేదన్నారు. ఎస్సీ కులంలో ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అన్న వ్యక్తి చంద్రబాబు అంటూ తీవ్రంగా మండిపడ్డారు. దళితులంటే చంద్రబాబుకు నచ్చరని ఆయన చెప్పారు. పెత్తందారి పార్టీలకు పెత్తందారి నేతలకు పేదలు పట్టరని విమర్శించారు. పేదలకు అండగా ఉండాలని పెత్తందారి పార్టీలకు ఎందుకు ఆలోచన రాదని ప్రశ్నించారు." వైసీపీ నుంచి శాసనమండలిలో 29 మంది సభ్యులు బలహీనవర్గాల వారేనని.. 8 మందిని రాజ్యసభకు పంపితే అందులో సగం ఎస్సీ, బీసీలే.. 13 జడ్పీ ఛైర్మన్లలో 9 మంది బలహీనవర్గాల వారే.. ఇలాంటి సామాజిక న్యాయం మన ప్రభుత్వంలో తప్పితే ఎక్కడైనా చూశారా?.. ఎక్కడా లంచాలు లేవు, ఎక్కడా వివక్ష లేదు." అని సీఎం జగన్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేయాలి

**- కాంటెస్టెడ్ ఎమ్మెల్యే దయానంద్**



**టీ మీడియా, జనవరి 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చెయ్యాలి.పదవ తరగతి వార్షిక పరీక్షలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా చూడాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యతో పాటు మోటివేషన్,లైఫ్ స్కిల్స్ అంశాలపై విద్యార్థులకు తెలియజేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై అధికారుల పర్యవేక్షణ ఉండాలి విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి. దీనికి ప్రజా ప్రతినిధులు అందరు సహకరిచాలి కోరారు. రేపటి భావి భారత పౌరుల భవిష్యత్ తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై ఉంటుందని తెలిపారు.

## దోపిడీ నుంచి రాష్ట్రాన్ని కాపాడడానికి ప్రజలు సహకరించాలి

- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్,తుమ్మ ల, పొంగులేటి



**టి మీడియా, జనవరి 19, హైదరాబాద్ :** రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇరిగేషన్ మంత్రి ఎన్ ఉత్తం కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ఉమ్మడి ఖమ్మం జిల్లా సాగు నీటి ప్రాజెక్టులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమీక్ష సమావేశం అనంతరం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమాట్లాడారు.కొట్లాడి కోరి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే నీళ్ళ కోసంతెలంగాణ రాష్ట్రం 2014 లో ఏర్పడి నాటికి కేవలం 1552 కోట్ల రూపాయలతో దుమ్ముగూడెం రాజీవ్ సాగర్ ఇందిరా సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే నాలుగు లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి ఉండేది.1552 వేల కోట్లతో పూర్తయ్యే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి 23 వేల కోట్లకు ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని పెంచి ఎనిమిది వేల కోట్లు ఖర్చు పెట్టి పది సంవత్సరాలుగా ఒక ఎకరానికి కూడా గత ప్రభుత్వం గోదావరి నీళ్లను అందించలేదుకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దుమ్ముగూడెం రాజీవ్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి 1681 కోట్లు మంజూరు చేసి 889 కోట్ల రూపాయల పని చేశారు

ఇందిరా సాగర్ ప్రాజెక్టు కు 1824 కోట్ల రూపాయలు మంజూరు చేసి 1064 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు.ఈ రెండు ప్రాజెక్టులకు 1552 కోట్ల రూపాయలను తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏడాదికి 500 కోట్ల రూపాయల చొప్పున నిధులను కేటాయించిన మూడు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టులు పూర్తయి 3 లక్షల 30 వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందేది.

**రిడిజైన్ చేసి...సీతారామ అని పేరు పెట్టీ 18, 500 కోట్ల రూపాయలకు గత ప్రభుత్వం అంచనాలు పెంచారు**
సీతమ్మ సాగర్ మల్టీపర్పస్ బ్యారేజ్ పేరిట 4481 కోట్ల రూపాయలు కేటాయించారు.లి1552 కోట్లతో పూర్తి అయ్యే ప్రాజెక్ట్ ను 23 వేల కోట్ల రూపాయలకు పెంచారు.ఇప్పటికే 8వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీళు ళ ఇవ్వలేదు.ప్రాజెక్టు రీడిజన్ పేరిట గద ప్రభుత్వం ఆర్థిక దోపిడీకి పాల్పడింది.దోపిడీ నుంచి రాష్ట్రాన్ని కాపాడడానికి ప్రజలు సహకరించాలి.గత ప్రభుత్వం కేవలం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతా రామ ప్రాజెక్టు పేరిట చేసిన ఆర్థిక దోపిడీ చూసికడుపుతరుక్కుపోతోంది.ప్రాజెక్టుల పేరిట గత ప్రభుత్వం దోపిడీ చేసిన ఈ సొమ్ము రాష్ట్ర ప్రజల పన్నుల ద్వారా వచ్చిందే. ఈ సంపద ప్రజలకు ఈ రాష్ట్రానికి ఉపయోగపడాలి. గోదావరి శబరి నది కలిసే ప్రాంతం నుంచి ఇందిర సాగర్ ప్రాజెక్టును డిజైన్ చేయగా గత ప్రభుత్వం చేసిన రీ డిజైన్ వల్ల ఈ నది నుంచి 365 రోజుల పాటు వచ్చే నీళ్లను తెలంగాణ ప్రజలు కోల్పోయారు.

## కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు.. 420 హామీలు

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**టీ మీడియా, జనవరి 19, హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కాదు.. అవి 420 హామీలు అని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.గవర్నర్ ప్రసంగంలో తెలంగాణ గుళ్ళ అయ్యిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విఫలం అయ్యిందని అబద్ధాలు మాట్లాడించారు. అందుకే స్వేద పత్రం విడుదల చేశాం. తెలంగాణ సమగ్ర అభివృద్ధిని పొందుపరిచాం. గణాంకాలు, ఆధారాలతో సహా వివరించాం. అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా.. రూ. 2 లక్షల రుణం తెచ్చుకోండి అని పీసీసీ అధ్యక్షుడి హెూదాలో రేవంత్ మాట్లాడారు. తుమ్మల నాగేశ్వర్ రావు రుణాలు వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లేకుంటే కేసులు పెట్టండి అని అంటున్నాడు. పత్రికల్లో కూడా వచ్చింది. ప్రియాంక గాంధీ నిరుద్యోగ భృతి ఇస్తామని చెబితే, భట్టి విక్రమార్క భృతి ఇస్తామని చెప్పలేదని హరీష్ రావు అడిగిన ప్రశ్నకు అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా తెస్తామని హామీ ఇచ్చారు కానీ అది సాధ్యం కాదని మొన్న స్పష్టమైంది' అని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ నోటికి ఎంత వస్తే అంత అనుకుంటూ హామీలు ఇచ్చారు. అందుకే 420 హామీలను అమలు చేసేదాకా విడిచి పెట్టం. ప్రధాని, అదానీ ఒక్కటని విమర్శలు చేసిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నేడు ఆయనతోనే ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాహుల్ గాంధీ నిన్ననే అదానీని తిడితే, రేవంత్ రెడ్డి అదే సమయంలో దావోస్‌లో ఒప్పందం చేసుకున్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడిన కాంగ్రెస్, బీజేపీ నాయకుల అసలు రంగు బయట పడుతున్నది. కేసీఆర్ ఉన్నంత కాలం అదానీ ఇక్కడ అడుగు పెట్టలేదు. కానీ కాంగ్రెస్ రాగానే ఎలా అడుగు పెడుతున్నాడని కేటీఆర్ నిలదీశారు.

ఇక హరీశ్ రావు నాయకత్వంలో కార్యకర్తలంతా క్రియాశీలకంగా పని చేయడంతో గత ఎంపీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించాం. ఈ సారి కూడా మెదక్‌లో గులాబీ జెండా ఎగరబోతున్నది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. గత పదేళ్ళలో తెలంగాణ తరుపున గళం విప్పింది మన బీఆర్ఎస్ ఎంపీలు అనే విషయం మరచి పోవద్దు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే. మన బలం, మన గళం, మన గులాబీ జెండా పార్లమెంట్‌లో ఉండాలి. లేకుంటే తెలంగాణ ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని. ఇదే విషయం ప్రజలకు చెప్పాలి. నిరాశ వీడాలి. బయటికి రావాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తామంటున్నారు

### మేమే వద్దంటున్నాం: మంత్రి జూపల్లి



**టీ మీడియా, జనవరి 19,కొల్హాపూర్:** బీఆర్ఎస్ కు రెండు, మూడు సీట్లకు మించి రావని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నుంచి పోటీ చేయడానికి అభ్యర్థులు భయపడుతున్నారని చెప్పారు. 6 గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే 2 అమలు చేశామని, మిగతా హామీలు కూడా అమలయితే బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. హామీలు నేరవేర్చనందుకే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందన్నారు.

**అదానీని ముఖ్యమంత్రి కలిస్తే తప్పేంటి?**
శాసనసభ సాక్షిగా బీఆర్ఎస్ అప్పుల కుప్ప బయటపడిందని.. మంచి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చేశారని, పరిపాలన వ్యవస్థను భ్రష్టు పట్టించారని జూపల్లి విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చి 2 నెలలు కాకముందే పథకాలు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. తమ హామీలతో పోటీపడి బీఆర్ఎస్ పథకాలు ప్రకటించింది కదా.. మరి వాటిని ఎలా అమలు చేసేవారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హామీలు నిలబెట్టుకోలేదు కాబట్టే ప్రజలు తిరగబడ్డారని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి కోసం అదానీని ముఖ్యమంత్రి రేవంత్ కలిస్తే తప్పేంటని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మైత్రి ప్రజలందరికీ తెలుసునని ఎద్దేవా చేశారు.

**ఫ్రస్టేషన్ లో కేటీఆర్, హరీశ్ రావు**
బీఆర్ఎస్ వీడడానికి ఎమ్మెల్యేలు ముందుకు వస్తున్నారని.. తామేమెరినీ ప్రోత్సహించడం లేదని జూపల్లి వెల్లడించారు. అసెంబ్లీలో తమకు సరిపడా మెజారిటీ ఉందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వేల కోట్లు గుమ్మిరించినా ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కట్టారని తెలిపారు. కేటీఆర్, హరీశ్ రావు ఫ్రస్టేషన్ లో అసత్య ప్రచారం చేస్తున్నారని.. బావబామ్మరిది నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. కార్యకర్తలను కాపాడుకోవడానికి గంభీరంగా మాట్లాడుతున్నారని.. 60 లక్షల మంది సభ్యత్వం ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు, అబద్ధాలు మానుకోవాలని హితవు పలికారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై తమ ప్రభుత్వం దర్యాప్తు చేయిస్తోందని తెలిపారు.

**కేటీఆర్‌కు యెన్నం శ్రీనివాసరెడ్డి కౌంటర్**
సీఎం రేవంత్ రెడ్డి సరిగా ఇంగ్లీషు మాట్లాడలేకపోతున్నారని పెయిడ్ ఆర్టిస్ట్ లతో ప్రభుత్వం మీద బురద చల్లేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కేటీఆర్ ఇంగ్లీషు మాట్లాడటానికే తప్పా.. అడ్మినిస్ట్రేషన్‌కి పనికిరారని కౌంటర్ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ, లాల్ బహదూర్ శాస్త్రికి ఇంగ్లీషు రాదని తెలిపారు.

## కల్తీ కల్లు ను నియంత్రించలేని ఎక్సైజ్ సీఐని సస్పెండ్ చేయాలి

**- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్**



**టీ మీడియా, జనవరి 19, గోదావరిఖని :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కల్తీ కల్లును అరికట్టలేని ఎక్సైజ్ సి.ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ప్లకార్డులతో స్థానిక చౌరస్తాలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య హాజరై మాట్లాడుతూ... నీరా,కల్లు అమ్మడానికి సొసైటీల అనుమతులు పొంది ఆర్థిక దురాశతో నిషేధిత డైజోఫామ్, ఆల్ఫాజలం, క్లోరోఫామ్ వంటీ మత్తు పదార్థాలను కలిపి అమాయక ప్రాణాలను బలికుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 రోజులలో ముగ్గురు ప్రాణాలు ఈ కల్తీ కల్లుకు బలయ్యాయని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రెండు సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు 12-13 కల్లు డిపోలు నడుస్తున్నాయని దురాశకు పోయి కల్తీ కళ్ళును ఈ డిపోలు అమ్మడం జరుగుతుందని వీళ్ళు ఇచ్చే మామూళ్లకు ఆశపడి ఎక్సైజ్ శాఖ అధికారులు కల్తీకల్లు పై ఎలాంటి నియంత్రణ చేయకుండా పరోక్షంగా అమాయకుల ప్రాణాలు పోవడానికి కారణం అవుతున్నారని ఆరోపించారు. గత ఆరు ఏడు సంవత్సరాలుగా ఇక్కడే ఎక్సైజ్ సిఐ గా పాతుకపోయినా ఖని ఎక్సైజ్ సిఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఖని లో అనేక అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ ఎక్సైజ్ సిఐ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇక్కడ ఉన్న సిఐని సస్పెండ్ చేసి ఇక మీదట కల్తీకల్లు అమ్మకుండా నియంత్రించి అమాయక ప్రజల ప్రాణాలను కాపాడాలని ఉన్నత అధికారులను కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు సాదుల శివ,ఆసాల నవీన్, రేణుకుంట్ల ప్రీతం,రాణవేణి సుధీర్ కుమార్, డబ్బెట గోపికృష్ణ, భూసారపు రాజు, ఎలకపల్లి సురేష్ , వినయ్,కరీం,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న కొప్పుల దంపతులు



**టీ మీడియా, జనవరి 19, పెద్దపల్లి :** శ్రీశైలం లో కొలువు తీరిన భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీసమేతంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం వేదపండితులు పూర్ణకుంభంతో కొప్పుల ఈశ్వర్ కి స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సంధర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవటం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, ఆ అమ్మవారి దీవెనలు మనందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకున్న అన్నారు.




## మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు

**- టీజేస్ జిల్లా అధ్యక్షులు యంఏ ఖాదర్ పాష**

**టీ మీడియా, జనవరి 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో బండారు నగర్ లో 24 వ వార్డుకు చెందిన జనార్దన్ రెడ్డి తండ్రి.భీమ్ రెడ్డి అనారోగ్యం క్యాన్సర్ తో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు మరణించడం జరిగింది. ఆ వార్డుకు చెందిన బాలయ్య సమాచారం ఇవ్వగానే తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు యంఏ ఖాదర్ పాష, జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణ, టౌన్ అధ్యక్షులు రఘు నాయుడు, చుక్కయ్య శెట్టి,వెంకటస్వామి,షేక్ వలి అందరు కలిసి భీమ్ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబాన్ని ఓదార్చి వారి కుటుంబానికి ఎల్లవేళలా టీజేస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.



## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన పాత్రికేయులు

**టీ మీడియా, జనవరి 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఇటీవల సీనియర్ జర్నలిస్ట్ పోలిశెట్టి బాలకృష్ణ, నేటి ధాత్రి దినపత్రిక జిల్లా విలేకరి పోలిశెట్టి సురేష్ ల మాతృమూర్తి సులోచనమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీనియర్ పాత్రికేయులు జయ ప్రకాష్, సాక్షి జిల్లా ఇంచార్జి. బోలెమోని రమేష్,ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి బి. లక్ష్మణ్, ఎన్టీవి. అంజి, 3టీవీ . అశోక్ రెడ్డి, అమ్మ న్యూస్. ఈశ్వర్, జై తెలంగాణ. రాము, ప్రజా పక్షం డివిజన్ ఇంచార్జి. ఆంజనేయులు, వైకే. రమేష్ లు పరామర్శించారు. మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి ఎల్లవేళలా జర్నలిస్టుల తరుపున అండగా ఉంటామని వెల్లడించారు.



## బోరును పునద్దరించి నీటి సమస్యను తీర్చండి

**- నిమ్మరాజుల రవి**

**టీ మీడియా, జనవరి 19,గోదావరిఖని :** లింగాపూర్ గ్రామం ఎస్సీ కాలనీలో గత మూడు నెలలుగా బోరు మోటర్ చెడిపోవడం వలన కాలనీ ప్రజల ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీ సిబ్బంది దాన్ని మారుస్తామని తీసుకెళ్లడం జరిగింది. అయితే మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని నీళ్ల కోసం చాలా ఇబ్బంది పడుతున్నామని ఎన్నిసార్లు గ్రామపంచాయతీ అధికారులతో మొరపెట్టుకున్న స్పందించడం లేదని దళితులు అంటే చిన్న చూపు చూస్తున్నారని ఎంపీడీవో స్పందించి వెంటనే ఈ బోరును పునరిద్దరించి కాలనీవాసులకు నీటి సౌకర్యం కల్పించాలని లేదంటే ఆందోళన చేస్తామని కాలనీవాసులు వాపోయారు. ఈ కార్యక్రమంలో నిమ్మరాజుల రవి,గుర్రం రాయలింగ్,ఇరికిల్ల లచ్చమ్మ, ఏలకటూరి తిరుపతమ్మ, సుందిళ్ల నాగజ్యోతి, గాలి రాజేశ్వరి,గాలి దేవమ్మ,ఇరికిల్ల రాజమ్మ,గుర్రం సత్యం, తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

**- పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి**

**- సి.హెచ్. మధుమోహన్**

**టీ మీడియా, జనవరి 19, పెద్దపల్లి :** జనవరి 20, జనవరి 21న పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధుమోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం 2024 లో భాగంగా జనవరి 20 , 21 తేదీలలో రెండు రోజులు పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని రెండు రోజుల పాటు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండి ప్రజల నుండి ఓటర్ నమోదు కొరకు, సవరణలపై దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కులేని వారందరూ ఓటర్ గా నమోదు కొరకు ఈ అవకాశం వినియోగించుకోగలరని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి తెలిపారు.

# నా చిన్నతనంలో ఇలాంటి ఇల్లు ఉండి ఉంటే

**- ప్రసంగిస్తూ కన్నీరు పెట్టుకున్న ప్రధాని మోదీ**



**టీ మీడియా, జనవరి 19,షోలాపూర్:** మహారాష్ట్రలోని షోలాపూర్‌లో 8 అమృత్ ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం (జనవరి 19) శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.2,000 కోట్ల విలువైన ప్రాజెక్ట్ ఇది. అనంతరం మోదీ ప్రసంగిస్తూ చిన్ననాటి రోజులను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ క్రమంలో ఆయన ఒకింత భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకున్నారు. ప్రధాన మంత్రి ఆవాస యోజన-అర్బన్ పథకం కింద మహారాష్ట్రలో 90 వేలకుపైగా ఇళ్లను పంపిణీ చేశారు. షోలాపూర్‌లోని రాయ్‌నగర్ హౌసింగ్ సొసైటీకి చెందిన చేనేత కార్మికులు, విక్రేతలు, పవర్ లూమ్ కార్మికులు, ర్యాగ్ పికర్స్, బీడీ కార్మికులు, డ్రైవర్లు, తదితరులకు కొత్తగా నిర్మించిన 15 వేల ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు.

### ఇలాంటి ఇంట్లో ఉండాలనుకున్నాను'

అనంతరం మోదీ సభలో ప్రసంగించారు.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద దేశంలోనే అతిపెద్ద సొసైటీని ఈ రోజు ప్రారంభించాం. ఇళ్లను చూడటానికి వెళ్లినప్పుడు నా బాల్యం గుర్తొచ్చింది. నా చిన్నప్పుడు ఇలాంటి ఇంట్లో నివసించే అవకాశం వస్తుందా అని అనుకున్నాను.. అంటూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం గద్గత స్వరంతో మాట్లాడుతూ.. కాని నేడు వేలాది కుటుంబాల కలలు నెరవేరడం చూసి నాకు సంతృప్తి కలిగింది. వారి ఆశీర్వాదాలే నాకు అతిపెద్ద ఆస్తి. బడుగు వర్గాల వారికి గృహాలు అందిచాలనే మా నిబద్ధతలో ఒక కీలక మైలురాయి అధిగమించామన్నారు. హౌసింగ్ ప్రాజెక్ట్, ప్రతిష్ఠాత్మకమైన-అర్బన్ పథకంలో భాగంగా పట్టణ పేదలకు మౌలిక సదుపాయాలతో కూడిన పక్కా గృహాలను అందించడం ద్వారా వారి గృహ అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు గుర్తు చేసుకున్నారు.శ్రీరాముడి ఆశయాలను అనుసరించి దేశంలో సుపరిపాలన, నిజాయితీ రాజ్యమేలేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జనవరి 22న 'రామజ్యోతి'ని వెలిగించాలని ప్రజలను కోరారు. ప్రజల జీవితాల నుండి పేదరికాన్ని తొలగించడానికి ఇది ఒక ప్రేరణ అని ఆయన అన్నారు. 'మోదీ హామీ ఇస్తే.. అది నెరవేర్పు హామీ' అని ఆయన అన్నారు. ఇచ్చిన వాగ్దానాలను గౌరవించాలని రాముడు మనకు బోధించాడు. పేదల సంక్షేమం, సాధికారత కోసం మేము నిర్దేశించిన అన్ని లక్ష్యాలను నెరవేరుస్తున్నామన్నారు. ఇళ్లు, మరుగుదొడ్ల నిర్మాణానికి 10 ఏళ్లు పట్టిందని, ఈ సౌకర్యాల కొరత పేదలకు, ముఖ్యంగా మహిళలకు అవమానకరమని మోదీ అన్నారు. 'ఇజ్జత్‌కీ గ్యారెంటీ' కింద మహిళల కోసం 10 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని, ఇప్పటివరకు నాలుగు కోట్లకు పైగా పక్కా ఇళ్లను నిర్మించామని మోదీ అన్నారు.తమ ప్రభుత్వం పేదల సంక్షేమం, కార్మికుల గౌరవంపై దృష్టి సారించిందని ప్రధాని అన్నారు. పెద్ద కలలు కనాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన ఆయన, 'మీ కల నా సంకల్పం, అది మోదీ హామీ' అని ఆయన అన్నారు.'గరీబీ హఠావో' అనేది గతంలో కేవలం నినాదం మాత్రమేనని, పథకాలు లబ్ధిదారులకు చేరలేదని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ ఉద్దేశం, విధానం, విధేయత స్పష్టంగా లేవని, అయితే తమ ప్రభుత్వ ఉద్దేశం స్పష్టంగా ఉందని అన్నారు. ప్రజలకు అధికారం ఇవ్వడమే విధానమని, దేశం పట్ల తమకు పూర్తి విధేయత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్రలోని 10,000 మంది లబ్ధిదారులకు పీఎం-స్వానిధి మొదటి, రెండవ విడతల పంపిణీని కూడా ఆయన ప్రారంభించారు.

## రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రపై కేసు



**.టీ మీడియా, జనవరి 19,అస్సాం:** రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర ఆదివారం మణిపూర్ నుంచి ప్రారంభమైంది. ప్రారంభమైన అయిదు రోజులకే కేసు నమోదైంది. గురువారం అస్సాంలోని జోర్హాట్ పట్టణంలో అనుమతి లేని ప్రదేశం మీదుగా యాత్ర చేశారంటూ యాత్ర నిర్వాహకులు కేబీ బైజుపై కేసు నమోదు చేశారు పోలీసులు. గతంలో యాత్రకు అనుమతి ఇచ్చిన కేబీ రోడ్ వైపు వెళ్లకుండా పట్టణంలోని మరో మార్గం గుండా యాత్ర సాగినందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు పోలీసులు. దీంతో ఆ ప్రాంతమంతా అస్తవ్యస్తమైనట్లు చెప్పారు. రాహుల్ అటువైపుగా పాదయాత్ర చేయడంతో ఒక్కసారిగా ప్రజలు యాత్రలో పాల్గొన్నారు. రాహుల్?ను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఒకరిపై ఒకరు పడిపోయారు. తీవ్ర తొక్కిసలాట చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటన కారణంగానే యాత్రపై, దాని నిర్వాహకులపై సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారని కేబీ బైజు తెలిపారు. యాత్ర నిర్వహించే జిల్లా యాంత్రాంగం నిబంధనలను పాటించలేదని, రహదారి భద్రతా నియమాలను ఉల్లంఘించారని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు పోలీసులు.ఈ చర్యలపై కాంగ్రెస్ నేత దేబబ్రత సైకియా స్పందించారు. యాత్రకు ముందుకు సాగనివ్వకుండా అవసరమైన చర్యలు, అడ్డంకులు సృష్టిస్తున్నట్లు తెలిపారు. ఇది పాలకులు వేసిన ఎత్తుగడగా అభివర్ణించారు. పీడబ్ల్యూడీ పాయింట్ వద్ద ట్రాఫిక్ పోలీసులు ఎవరూ లేరని, గతంలో నిర్ణయించిన మార్గం చాలా చిన్నది కారణంతో వేరే మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు కాంగ్రెస్ నేతలు. పైగా తమ ర్యాలీలో భారీగా ప్రజలు పాల్గొన్నారని చెప్పారు. దీంతో తాము కేవలం కొన్ని మీటర్ల పరిధి వరకు మాత్రమే పక్క మార్గంలో యాత్ర చేపట్టామని వివరించారు. అస్సాంలో తొలిరోజు యాత్ర విజయవంతమవుతుందన్న భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు దేబబ్రత తెలిపారు. ఎన్ని ఇబ్బందులు కలిగించినప్పటికీ అస్సోంలో జనవరి 25 వరకూ 17 జిల్లాల గుండా 833 కిలో మీటర్ల మేర యాత్ర కొనసాగుతుందని తెలిపారు. అలాగే మొత్తం భారత్ జోడో న్యాయ్ యాత్ర దేశంలోని 15 రాష్ట్రాల్లో 110 జిల్లాల మీదుగా 67 రోజుల పాటు 6713 కిలోమీటర్లు ప్రయాణించేలా ప్రణాళికలు రచించారు.

# డ్రగ్స్, మాదక ద్రవ్యాల పై అవగాహన

**- తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం**



**టీ మీడియా, జనవరి 19, పెద్దపల్లి :** పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతిక సారధి కళాబృందం. పరిసరాల పరిశుభ్రత పైన డ్రగ్స్, మాదక ద్రవ్యాల పైన తెలంగాణ సంస్కృతిక సారధి కళాబృందం తమ ఆట పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు గుండ్ల స్నేహలత, బుర్ర శంకర్ గౌడ్, దయ నర్సింగ్, ఢిల్లీ వెంకటస్వామి, సానకొండ రవీందర్ సరిత,స్పందన, స్వప్న, ఉప్పు స్పందన తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు



**టీ మీడియా, జనవరి 19, వికారాబాద్:** పులుమద్ది గ్రామ సమీపంలో జరిగిన మహిళ హత్య కేసును చెందిన పోలీసులు చేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ కోటిరెడ్డి వికారాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించి మహిళ హత్యకు గల కారణాలను వివరించారు.చేవెళ్ల గ్రామానికి చెందిన అనసూయ (35) అనే మహిళకు ధారూరు మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన తలారి బాబుకు గత మూడు నాలుగు సంవత్సరాలుగా అక్రమ సంబంధం కొనసాగుతుంది. బాబు పటాన్ చెరువులో వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే అనసూయకు పలు సందర్భాల్లో డబ్బులు ఇవ్వడం, ఆ డబ్బులు తిరిగి అడుగడంతో ఇరువురి మధ్య మనస్పార్థాలు ఏర్పడి దూరంగా ఉంటూ వస్తున్నారు. అనసూయ వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని అనుమానంతో తలారీ బాబు అనసూయను హత్య చేయాలని నిర్ణయించి ఈ నెల 14న వికారాబాద్ పులుమద్ది ప్రాంతానికి తీసుకొచ్చి మధ్యం తాగించి ఆపై హత్య చేసి నిప్పంటించాడు. మృతురాలి ఒంటిపై బంగారం, వెండి తీసుకెళ్లి కేసును పక్కదోవ పట్టించే ప్రయత్నం చేసినట్లుగా పోలీసులు తెలిపారు. 15వ తేదీన సర్పంచ్ మాదవరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని టీమ్ లు ఏర్పాటు చేసి 48 గంటలలో కేసును ఛేధించడం జరిగిందన్నారు. కేసును త్వరగా గుర్తించిన క్లోస్ చేసిన పోలీసులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ రవీందర్, డీఎస్పీ నర్సిములు, సీఐలు శ్రీను, ఆంజనేయులు, ఎస్ఐలు సంతోష్, అనిత, భరత్ భూషణ్ లు పాల్గొన్నారు.

# బీజేపీ రాముడి పేరుతో రాజకీయాలు ఆపాలి

**- మంత్రి పొన్నం ప్రభాకర్**



**టీ మీడియా, జనవరి 19, హైదరాబాద్ :** శ్రీరాముడు అందరివాడని, కొందరి వాడు అన్నట్లుగా బీజేపీ ప్రచారం చేయడం సరికాదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాముడి గుడి పేరుతో బీజేపీ రాజకీయం చేయడం ఆపాలని మంత్రి సూచించారు. పవిత్ర కార్యాన్ని రాజకీయాలకు వాడుకోవడం మంచిపద్ధతి కాదన్నారు. ఆలయ నిర్మాణం పూర్తి కాకుండానే ప్రాణ ప్రతిష్ఠ చేయడమేంటని ప్రశ్నించారు. రామాలయం ప్రాణప్రతిష్ఠ ప్రధాని మోదీ చేయడాన్ని పీఠాధిపతులే వ్యతిరేకించారని గుర్తు చేశారు. రాములవారి అక్షతల పేరుతో బియ్యం సంచులు ఇస్తున్నారని ఆక్షేపించారు. మళ్లీ గెలుస్తామో..తిరుగుబాటు వస్తుందో కాలమే నిర్ణయిస్తుందన్నారు. మహిళకు ఉచిత బస్సు సౌకర్యం వద్దంటూ కొందరు పిల్ వేయడం సరికాదన్నారు

## అలా జరిగితే ఏపీకి లాభం, తెలంగాణకు తీవ్ర నష్టం

**- ఎమ్మెల్యే హరీశ్‌రావు**



**టీ మీడియా, జనవరి 19, హైదరాబాద్ :** తెలంగాణకు ప్రాణప్రదమైనవి నీళ్లు.. రాజకీయాలు మాట్లాడాల్సిన టైమ్‌లో మాట్లాడుతాం. రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారబోతున్న అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ కలిసి మాట్లాడారు. ఎన్నికలప్పుడు రాజకీయాలు మాట్లాడుకుందాం. ఆ తర్వాత అభివృద్ధిపై చర్చించాలన్నారు. ఉమ్మడి సాగు నీటి ప్రాజెక్టులు కేంద్రం చేతిలోకి వెళ్తాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఉమ్మడి ప్రాజెక్టులు కేఆర్ఎంబీ పరిధిలోకి వారం రోజుల్లోగా వెళ్తాయని నిన్న ఢిల్లీ లో జరిగిన ఉన్నత స్థాయి మీటింగ్‌లో నిర్ణయమైనట్టుగా తెలుస్తున్నది. ఇదే జరిగితే ఏపీకి లాభం, తెలంగాణకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జూలై 2021 లోనే కేంద్రం కేఆర్ఎంబీ పరిధిలోకి ఉమ్మడి ప్రాజెక్టులను తేవాలని కేంద్రం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను కేసీఆర్ నాడు గట్టిగా వ్యతిరేకించారు. మేము ఆనాడు కొన్ని షరతులు పెట్టాం. వాటిని ఇంకా కేంద్రం ఒప్పుకోలేదని గుర్తు చేశారు. కృష్ణా జలాల్లో ఇంకా తెలంగాణ వాటా తేలనప్పుడు కేఆర్ఎంబీ పరిధిలోకి ఉమ్మడి ప్రాజెక్టులను ఎలా తెస్తారని ప్రశ్నించారు.

## నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం



**టీ మీడియా, జనవరి 19,మంథని :** 18 సంవత్సరాలు నిండిన, యువతి, యువకులకు ఇప్పటి వరకు ఓటు నమోదు చేసుకొని వ్యక్తుల కోసం జనవరి 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించి ముత్తారం మండల తహశీల్దార్ బి.రాజేశ్వరి గారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 20, 21శని వారం, ఆదివారం రోజున ముత్తారం మండలం లోని 25 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, 01-01-2 024నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఫారం నెంబర్ 6 ద్వారా, సవరణల కోసం ఫారం నెంబర్ 8 ద్వారా, తొలగింపు కోసం ఫారం 7 ద్వారా, దరఖాస్తులను నింపి సంబంధిత బిఎల్ ఓలకు అందజేయాలని మరియు ఓటర్లు ఒకే చోట తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 (43 ఆఫ్ 1950 లోని సెక్షన్ 31 ప్రకారం, ఒకటి కంటే ఎక్కువ స్థానాల్లో ఓటు కలిగి ఉంటే 1 సం. వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడతాయి. ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు అయినట్టైతే, మీరు నివసించని చిరునామా నుండి మీ ఓటును తొలగించడానికి ఫారం-7 ఉపయోగించి ధరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు. మీరు ప్రస్తుత నివసిస్తున్న చిరునామాలో ఓటరు జాబితాలో పేరు అలాగే ఉంచుకోవచ్చు అని పేర్కొన్నారు.

## పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షునిగా చందుపట్ల సునీల్ రెడ్డి నియామకం



**టీ మీడియా, జనవరి 19, పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గానికి చెందిన చందుపట్ల సునీల్ రెడ్డి నీ, బిజెపి అధిష్టానం పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షునిగా ఉత్తర్వులు జరిచేశారు. ఈ మేరకు సునీల్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి మరియు నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి నా వంతు ఎల్లప్పుడు కృషి చేస్తా అని అన్నారు.

## గుంటూరు కారం సినిమా ని వెంటనే నిలిపి చేయాలి

**- సినిమా దర్శక నిర్మాతలు వెంటనే క్షమాపణలు చెప్పాలి**



**టీ మీడియా, జనవరి 19, గోదావరిఖని :** మహేష్ బాబు నటించిన గుంటూరు కారం సినిమాలో విలన్ ల పేర్లు (మార్క్స్, లెనిన్) వెంటనే తొలగించి దర్శక నిర్మాతలు క్షమాపణ చెప్పాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు కొంటు సాగర్ శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సినిమాలో విలన్ల పేర్లు (మార్క్స్, లెనిన్) పెట్టడాన్ని అభ్యంతరం వ్యక్తం చేస్తూ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సినిమా పోస్టర్లను తగలబెట్టడం జరిగిందని వారు సందర్భంగా తెలిపారు. సామ్రాజ్యవాదానికి పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి కార్మికుల హక్కుల సాధనకై పోరాడిన గొప్ప వ్యక్తులు అని గుర్తు చేశారు. సినిమాలో విలన్ల పేర్లు (మార్క్స్, లెనిన్) తొలగించని పక్షంలో గుంటూరు కారం సినిమా ప్రదర్శనలను రాష్ట్ర వ్యాప్తంగా అడ్డుకుంటామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామగుండం సహాయ కార్యదర్శి రాజకుమార్,ఈస్ట్ ఏరియా కో కన్వీనర్ సురేష్,యంగ్ ఉమెన్స్ కమిటీ నాయకురాలు హమీద,కల్పన, నాయకులు ప్రవీణ్, సాగర్,కృష్ణ,శివ, సతీష్,మహేష్, రజిత,సంధ్య పాల్గొన్నారు.

## టీ మీడియా క్యాలెండర్ని ఆవిష్కరించిన మహిళా పోలీస్ స్టేషన్ సిఐ



**టీ మీడియా, జనవరి 19, కరీంనగర్:** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లోని కరీంనగర్మ హిళా పోలీస్ స్టేషన్ లో సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీ మీడియా 2024 క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐ విజయమని, క్రైమ్ రిపోర్టర్ వినయ్, షీ టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**టీ మీడియా, జనవరి 19, పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం, ముప్పిరితోట గ్రామంలో ఎస్ డి ఎఫ్ , డి ఎం ఎఫ్ టి 8.50o8.28 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన పలు అభివృద్ధి పనులను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని మహిళా సంఘ భవనం ప్రారంభించి అనంతరం డి ఎం ఎఫ్ టి 25 లక్షల నిధులతో జనరల్ కమ్యూనిటీ హాలు ఓపెన్ షెడ్ మరియు జిపి 6 లక్షల నిధులతో సీ. సీ రోడ్లలకు శంకుస్థాపన చేసిన%జ%అనంతరం లోకపేట గ్రామంలో సిడిపి 5 లక్షల నిధులతో వాల్మీకి బోయ కమ్యూనిటీ హాలును శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు మరియు ఎమ్మెల్సీ.టి. భానుప్రసాద్ రావు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**టీ మీడియా, జనవరి 19, మహానంది :** మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మె శుక్రవారం 39వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీల దీక్షా శిబిరం వద్దకు సిఐటియు నాయకులు ఏసురత్నం, నాగరాజు చేరుకుని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని,కనీసవేతనం 26 వేలు ఇవ్వాలని, టీఎలు, డిఏలు ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించాలని, కనీస వసతులు కల్పించాలని, అంగన్‌వాడీల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని,అంగన్‌వాడీలు చేసే ప్రతి పోరాటానికి సిఐటియు మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, నారాయణమ్మ, జ్యోతి ఉషారాణి, గౌరీ,చండీ దేవి,మహేశ్వరి, పుష్పకళ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం ఎంపీ టికెట్ బీసీలకు కేటాయించాలి

**టీ మీడియా, జనవరి 19,ఖమ్మం :** పిండిప్రోలు రామమూర్తి అధ్యక్షులు జాతీయ బీసీ సంక్షేమ సంఘంఖమ్మం ఉమ్మడి జిల్లా ఈరోజు ఖమ్మం జిల్లా కార్యాలయంలో బీసీ సంఘ సమావేశం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పిండిప్రోలు రామమూర్తి మాట్లాడుతూ జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేదని ఖమ్మం జిల్లాలో రెండు ఎమ్మెల్యే టికెట్లకు ఒక బీసీ కూడా ఇవ్వలేదని అన్ని పార్టీలు ఖమ్మం ఎంపీ టికెట్ బీసీలకు ఇచ్చి బీసీలకున్యాయం చేయాలని అప్పుడే సామాజిక న్యాయం జరిగినట్టు అవుతుందని తెలంగాణ కోసం కొట్లాడింది అమరులయ్యింది జైలు పాలు అయింది బీసీలు బహుజనులు బీసీలకు రాజ్యాధికారంలో వాటా దక్కినప్పుడే తెలంగాణలో సమన్యాయం అవుతుందని కాంగ్రెస్ పార్టీని బీసీలు నమ్మి అధికారం కట్టబెట్టారని బీసీ డిక్లరేషన్ ప్రకటించిన విధంగా ఖమ్మం ఎంపీ టికెట్టు బీసీలకు ఇవ్వాలని అన్ని పార్టీలను కోరుచున్నాము బీసీలను ఓటు వేసే యంత్రాలుగా చూస్తున్నారు తప్ప రాజకీయంగా ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా అవకాశాలు కల్పించడం లేదని ఖమ్మం జిల్లాలో ఒక ఎమ్మెల్యే కూడా బీసీలు లేరని అలాగే నామినేట్ పోస్టులో కూడా బీసీలకు అవకాశం కల్పించాలనిఇప్పటికైనా అన్ని పార్టీలు బీసీలకు ఎంపీ టికెట్ ఇవ్వాలని అన్ని పార్టీలను కోరుచున్నాము ఖమ్మం జిల్లాలో ఒక ఎమ్మెల్యే కూడా బీసీ లేరు కనుక చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా పోతుంది బీసీలకు న్యాయం జరగాలంటే రాజ్యాంగం కల్పించిన హక్కు మా వాటా మాకు దక్కాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో బీసీలకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వలేకపోయింది కాబట్టి ఎంపీగా బీసీలకు అవకాశం కల్పించాలని ప్రతిపక్షంలో ఉన్న బీ ఆర్ఎస్ బిజెపి పార్టీ అన్ని పార్టీలను బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ జిల్లా సంఘం తీర్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగ రామాచారి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నోజు పుల్లయ్య ఖమ్మంఉమ్మడి యువజన సంఘం అధ్యక్షుడు పోతగాని రమణ కుమార్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జంగం వేణు రాష్ట్ర కార్యదర్శి అనసూరి చంద్రశేఖర్ జిల్లా కోశాధికారి రాపోలు రాంబాబు ప్రచార కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లగిశెట్టి మహేష్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల ప్రకాష్ యాదవ్ మధిర డివిజన్ ప్రెసిడెంట్ మొరం పాపారావు యువజన సంఘం నగర అధ్యక్షులు గోనే శ్రీ శ్రీ రూరల్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**- విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి**



**టీ మీడియా, జనవరి 19, మహానంది:** మహానంది మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్లలో శనివారం కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సబ్స్టేషన్లలో మరమ్మతులలో భాగంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడాలి

**- కార్మిక, కర్షక జిల్లా సదస్సు తీర్మానం**



**టీ మీడియా, జనవరి 19, పెద్దపల్లి :** సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త జిల్లా సదస్సు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాసపల్లి తిరుపతి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, అందుకు కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్య పోరాటం నిర్వహించాలని, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మడం, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను, సౌకర్యాలను నిర్వీర్యం చేయడము, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం, నిరుద్యోగాన్ని పెంచడం, నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలను అడ్డు అదుపు లేకుండా పెంచడం, పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజలకు విద్యా, వైద్యం అందుబాటులో లేకుండా చేయడం, సామాజిక అణిచివేత, నిరంకుశత్వం, చట్టసభలను, న్యాయవ్యవస్థలను తను అనుకున్న విధానాల కను గుణంగా పనిచేయడం గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక చర్యలు, వీటి మూలంగా ఉత్తన్నమవుతున్న ప్రజల అసంతృప్తిని, ఆవేదనను పక్కదారి పట్టించడానికి మత రాజకీయాలు చేస్తూ ప్రజలను భ్రమల్లో ముంచడం బిజెపి యొక్క నైజాం, అందుకే బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఈరోజు నుంచి ఫిబ్రవరి 16 వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో పెద్దపల్లి జిల్లాలోని కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల రుణమాఫీ వెంటనే చేయాలని, వ్యవసాయ కార్మికులకు వందరోజుల పనిని 200 రోజులకు పెంచాలని, రోజుకూలి 600 రూపాయలకు నిర్ణయించాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని, తదితర డిమాండ్లతో జరిగే ఈ దేశవ్యాప్త కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మంద రాజేందర్, నాయకులు శ్రావణపెల్లి వెంకటస్వామి, సతీష్, రవి, సురేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## కామేశ్వరి అమ్మవారికి వజ్రపు బంగారు ముక్కుపుడక అందజేత

**టీ మీడియా, జనవరి 19, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి భక్తులు వజ్రపు బంగారు ముక్కుపుడకను విరాళంగా అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ కు చెందిన కే.గోపాలకృష్ణ శర్మ,వెంకట సూర్య రామలక్ష్మి వారి పేరు మీద వారి కుమారుడు రవి రూపేష్ శర్మ,సంతోషి దీప దంపతులు రూ.40,800 రూపాయలు విలువగల ముక్కుపుడకను, అమ్మవారికి పట్టుచీర, అలాగే మహానందిలో ప్రతి నిత్యం భక్తుల కోసం నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రూ.10,000 భక్తులు ఆలయ ఏఈఓ మధుకు అందజేయగా, స్వామివారి తీర్థ ప్రసాదాలు బాండును అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్లు రంగన్న, నాగభూషణం పాల్గొన్నారు.


## మహువా నివాసానికి డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ అధికారులు



**టీ మీడియా, జనవరి 19, న్యూఢిల్లీ :** లోక్‌సభ నుండి బహిష్కరణ వేటుకి గురైన తృణమూల్ కాంగ్రెస్ నేత మహువా మొయిత్రా ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయించేందుకు శుక్రవారం అధికారులు ఆమె నివాసానికి చేరుకున్నారు. బంగ్లాను వెంటనే ఖాళీ చేయాలని ఆదేశిస్తూ ఈ వారం ప్రారంభంలో బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. మొయిత్రా తనంతట తాను బంగ్లాను ఖాళీ చేయకపోతే, అవసరమైతే బలగాలను ఉపయోగిస్తామని డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ ఆ నోటీసులో పేర్కొంది. ఆమెకు అవకాశం ఇచ్చామని, అయితే తాను అనధికార నివాసి కాదని నిరూపించడంలో ఆమె విఫలమయ్యారని పేర్కొంది. ఢిల్లీలో ఆమెకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయించేందుకు డైరెక్టర్ ఆఫ్ ఎస్టేట్స్ ఇచ్చిన నోటీసులపై స్టే ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు గురువారం నిరాకరించింది. వెంటనే ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయాల్సిందిగా ఆదేశించింది. దీంతో శుక్రవారం బంగ్లా ఖాళీ చేయించేందుకు డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ విభాగ అధికారులు ఆమె ఇంటికి వెళ్లారు. పార్లమెంటులో లంచం తీసుకుని ప్రశ్నలు అడిగారని ఆరోపిస్తూ గతేడాది డిసెంబర్ 8న ఆమెపై లోక్‌సభ బహిష్కరణ వేటు వేసింది.

# చారిత్రాత్మకమైన ఘట్టం..

## -సీఎం జగన్ రుణం తీర్చుకోలేం,ఏపీ మంత్రులు



**టీ మీడియా, జనవరి 19,విజయవాడ:** లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన సామాజిక సమతా సంకల్ప సభలో ఏపీ మంత్రులు ప్రసంగించారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఏదైనా గ్రాఫిక్సేనని.. ఇది చారిత్రాత్మకమైన ఘట్టం అంటూ మంత్రి వెల్లడించారు. జగన్ చెప్పారంటే చేస్తారంతే అంటూ ఆయన వ్యాఖ్యానించారు. పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం పెడతాం అంటే వ్యతిరేకించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఏ ముఖం పెట్టుకుని మన దగ్గరకు వస్తారని ప్రశ్నించారు. పేదరికాన్ని 12 శాతం నుంచి 6 శాతానికి తగ్గించిన ముఖ్యమంత్రి జగన్ అంటూ ఆయన పేర్కొన్నారు.

### భారతదేశం గర్వించదగ్గ ఘట్టం: డిప్యూటీ సీఎం

విజయవాడ నడిబడ్డున దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఏర్పాటు చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా పేర్కొన్నారు. ఇది భారతదేశం గర్వించదగ్గ ఘట్టమని.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఇవాళ అందరం ఇంత స్వేచ్ఛగా బతకగలుగుతున్నామన్నారు. ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను సీఎం జగన్ నడిపిస్తున్నారని ఆయన వెల్లడించారు. చంద్రబాబు దళితులను అవమానించాడని.. ఎవరైనా దళితుడిగా పుట్టాలి అనుకుంటారా అన్న వ్యక్తి చంద్రబాబు అంటూ తీవ్రంగా మండిపడ్డారు. ఆ దళితుడినే ఉప ముఖ్యమంత్రి చేసిన వ్యక్తి జగన్ అంటూ ఆయన కొనియాడారు. ఇటువంటి ముఖ్యమంత్రిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఎవరు, ఎన్ని కుట్రలు పన్నినా మనం అందరం గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాలన్నారు.

### జగన్ రుణం తీర్చుకోలేం: ఆదిమూలపు సురేష్

125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారని మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. ఏమిచ్చినా జగన్ రుణం తీర్చుకోలేమని ఆయన తెలిపారు. కుహనా మేధావులకు చెంప పెట్టు అంబేద్కర్ విగ్రహమని చెప్పారు. మనల్ని తలెత్తుకునేలా చేసిన జగన్ కు అందరం అండగా నిలబడదామని ప్రజలకు మంత్రి సూచించారు.

### ఇదొక చారిత్రాత్మక సందర్భం: మేరుగ నాగార్జున

ఇదొక చారిత్రాత్మక సందర్భమని మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో తాము ఆంధ్రప్రదేశ్‌లో అవమానాలకు గురయ్యామని ఆయన వెల్లడించారు. చంద్రబాబు అంబేద్కర్ విగ్రహాన్ని పెడతానని చెప్పి మోసం చేశాడని మండిపడ్డారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత గుండెలపై చేతులు వేసుకుని హాయిగా ఉండే పరిస్థితులు వచ్చాయన్నారు. దేశంలోని దళితులు అందరు గర్వపడుతున్నారన్నారు. కొండ మీద అమ్మవారు ఉంటే.. కొండ కింద అంబేద్కర్ వారిని పెట్టారన్నారు. అంబేద్కర్ వాదులను గుండెల్లో పెట్టుకున్న వ్యక్తి జగన్ అంటూ మంత్రి తెలిపారు. అంబేద్కర్ విగ్రహం తాకే అర్హత జగన్‌కు లేదని కొందరు అంటున్నారని.. అంబేద్కరిజాన్ని మోస్తున్న ఏకైక నాయకుడు జగన్ అంటూ ఆయన స్పష్టం చేశారు.

### రోల్ ఆఫ్ సోషల్ జస్టిస్ జగన్: తానేటి వనిత

ప్రపంచానికి భారతదేశాన్ని పరిచయం చేసిన మహానుభావుడు అంబేద్కర్ అంటూ హోంశాఖ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. అటువంటి మహా వ్యక్తి విగ్రహాన్ని ముఖ్యమంత్రి జగన్ ఏర్పాటు చేశారన్నారు. సోలో ఆఫ్ సోషల్ జస్టిస్, రోల్ ఆఫ్ సోషల్ జస్టిస్ జగన్ అంటూ ఆమె కొనియాడారు.

## నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**టీ మీడియా, జనవరి 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్లో వనపర్తి జిల్లా సిఐలు, డీఎస్పీ అడిషనల్ ఎస్పీ వారితో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి పురోగతిపై సంబంధిత సిఐ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ల వారీగా యు ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 Cr.P.C, తదితర కేసులను సమీక్ష చేశారు. మిసింగ్ కేసులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని త్వరితగతిన కనుగొనేలా చేయాలని ఆదేశించారు. అరెస్టులు, చార్జ్ షీట్లు, సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా చూసుకోవాలని వాటికి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నమోదైన కేసులలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి నేరస్తులు తప్పించుకునే వీలు లేకుండా న్యాయ స్థానాలలో తగిన సాక్ష్యాధారాలు ప్రవేశపెట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అన్నీ ఆదారాలు సేకరించి చార్జిషీట్ ధాకాలు చేయాలన్నారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ఎప్పటికప్పుడు పొందుపరచాలని తెలిపారు. ఆయా కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు , మెళకువలను అధికారులకు సూచించారు. POCSO కేసులు , రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలని, ఇతర కీలకమైన కేసుల్లో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు సమగ్రంగా చేపట్టాలని, మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, తప్పిపోయిన వారిని పట్టుకొనుటలో నిబద్ధత చూపించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలకు వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.

దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని అలాగే అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని పాపిలాన్ పరికరం ద్వారా వారి వేలి ముద్రలను తనిఖీ చేయాలి. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వాహన తనిఖీలు చేపట్టి ఎం.వి.చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోన్ యాప్ ల మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, అక్రమ మద్యం రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై NDPS కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి NDPS కేసులను డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షించాలి. వీటిని అరికట్టడం వల్ల చిన్న పిల్లలను మరియు యువతను కాపాడుకోగలుగుతాము. అధికారులు ఎప్పటికప్పుడు మారుతున్న చట్టాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుని ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా వ్యవహరించాలి పూర్తిస్థాయిలో విచారణ దర్యాప్తు చేసి ఖచ్చితమైన ఆధారాలతో కోర్టుకు సమర్పించి బాధితులకు సరైన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యాక్రమం నందు జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ , డీఎస్పీ శ్రీ ఆనంద రెడ్డి, వనపర్తి జిల్లా సిఐలు, తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఎస్సై ,డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ఎస్సై , పాల్గొన్నారు.

## కుల గణన సర్వే ప్రారంభం




**టీ మీడియా, జనవరి 19, మహానంది:** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ శివ నాగజ్యోతి ఆధ్వర్యంలో కుల గణనను సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లు సంయుక్తంగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. కుల గణన సర్వే వివరాల నమోదుకు వాలంటీర్ల సెల్ ఫోన్లలో ప్రత్యేక యాప్ నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న, కులగణన సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహిస్తున్నామని, ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సమగ్ర వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 19 నుంచి 28వ తేదీ వరకు 10 రోజుల పాటు సర్వే నిర్వహించడం జరుగుతుందని, స్థానికంగా అందుబాటులో లేని, ప్రజలు వారి వివరాలను 29వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు, ఐదు రోజుల పాటు తమ పరిధిలోని సచివాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున, వాలంటీర్లు దాదాభాష, రాజు పాల్గొన్నారు.

## బిల్కిస్ బానో కేసు నిందితుల పిటిషన్లను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు



**టీ మీడియా, జనవరి 19, న్యూఢిల్లీ :** బిల్కిస్ బానో కేసులో నిందితుల పిటిషన్‌లను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌లకు విచారణ అర్హత లేదని జస్టిస్ బివి.నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. గడువును పొడిగించేందుకు నిరాకరిస్తూ, ఆదివారంలోగా నిందితులు జైలులో లొంగిపోవాలని ఆదేశించింది. మీ వ్యవహారాలను చక్కదిద్దుకునేందుకు మీకు ఇప్పటికే రెండు వారాల సమయం ఇచ్చామని, ఇకపై గడువును పొడిగించలేమని ధర్మాసనం పేర్కొంది. బిల్కిస్ బానో కేసులో 11 మంది నిందితుల్లో ఒకరైన గోవింద్ బాయ్ నాయ్ సహా మరో ఇద్దరు జైలులో లొంగిపోయేందుకు మరికొంత సమయం కావాలని సుప్రీంకోర్టును కోరిన సంగతి తెలిసిందే. కుటుంబ బాధ్యతల రీత్యా తమకు మరికొంత సమయం ఇవ్వాలని పిటిషన్లలో పేర్కొన్నారు. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారాని పాల్పడటంతో పాటు ఆమె మూడేళ్ల కుమార్తె సహా ఏడుగురు కుటుంబసభ్యులను హత్య చేసిన సంగతి తెలిసిందే. ఆ 11 మంది నిందితులను గుజరాత్ ప్రభుత్వం రెమిషన్‌పై విడుదల చేయడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఆ ఉత్తర్వులను రద్దు చేస్తూ జనవరి 22లోగా నిందితులు జైలులో లంగిపోవాలని ఈ నెల 8న ఆదేశించింది



## బిజెపి ఆధ్వర్యంలో ఆలయాల శుద్ధి కార్యక్రమం

**- పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చురాము**

**టీ మీడియా, జనవరి 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో అయినా శ్రీ రామాలయం టెంపుల్ లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ అయోధ్య రాముని ప్రతిష్ట రోజు రోజు దగ్గర పడుతుంది. భారతదేశ ప్రజల కల సహకారం అవుతుందని నరేంద్ర మోడీ పిలుపు ఇచ్చినారు. అన్ని ఆలయాల శుద్ధి కార్యక్రమం భాగంలో భారతదేశ చిరకాల కాంక్ష రాముని అయోధ్య 22వ తారీఖు నాడు 12 గంటల ఐదు నిమిషాలకు ప్రతిష్ట జరుగుతుంది. కాబట్టి అన్ని ఆలయాలను శుద్ధి చేయవలసిందిగా దేశ నరేంద్ర మోడీ పిలుపునివ్వడం జరిగింది. దానిలో భాగంగా శుక్రవారం వనపర్తి రామాలయం టెంపుల్ లో శుద్ధి కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అయిన మున్నూరు రవీందర్ , నూతనంగా బిజెపి జిల్లా అధ్యక్షులు అయిన డి నారాయణ , టెంపుల్ విశ్వనాథం చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులైన కొండన్న, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కో కన్వీనర్ ప్రవీణ్ , వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి సుగుర్రం, రాయన్న సాగర్ ఓం ప్రకాశాలు, ఎద్దుల రాజు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## చిన్నారులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ

**- కెఎన్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో**

**టీ మీడియా, జనవరి 19, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా గోపాల్ మండలం కె ఎన్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో లలితా పబ్లిక్ స్కూల్ లో శనివారం నవోదయ పరీక్ష రాసే విద్యార్థులకు కె ఎన్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శివ కె ఎన్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహాయ నిధి నుంచి చిన్నారులకు పరీక్ష ప్యాడ్ లు, బబుల్ షీట్ నింపటానికి బ్లాక్ పెన్నులు బహుకరించారు. కె ఎన్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శివ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసమే విజయ సోపానం, ప్రతి మార్కు ఎంతో కీలకం , స్ఫూర్తి పొందడానికి సూది మొన కూడా సాయపడుతుంది, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదల ముఖ్యం, ప్రయత్నమే విజయానికి తొలిమెట్టు, పరీక్షల్లో విజయం సాధించి, తల్లి దండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చుకోవటమే కాకుండా తోటి చిన్నారులకు ఆదర్శం గా నిలవాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మేందర్ మాట్లాడుతూ శనివారం రాసే నవోదయ పరీక్ష చిన్నారులకు ఆల్ ది బెస్ట్ చెప్పటమే కాక , బబుల్ షీట్ చిట్కాలు వివరించారు. గెలిచేంత వరకు ఏ శబ్దం చేయకుండా ఒక్క సారి గెలిచి చూపండి మీ గెలుపే శబ్దం చేస్తుందని , ఆత్మవిశ్వాసం గల కొందరిచరిత్రే ప్రపంచ చరిత్ర, మీరు నవోదయ పరీక్షలో విజయం సాధించాలని, నవోదయ విద్యాలయాల వైపు మీ అడుగులు వేయాలనేదే మా బలమైన కోరిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాములమ్మ, ప్రిన్సిపాల్ రుక్మేందర్, కె ఎన్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ శివ , టీచర్లు శివ, సునిత, పుష్పలత, రజిత, లక్ష్మీ అత్యధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.



## పదోతరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

**టీ మీడియా, జనవరి 19, వనపర్తి బ్యూరో :** పదోతరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడానికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రోత్సాహం చాలా అవసరం. వనపర్తి జిల్లాలో పదో తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించేందుకు కృషి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. విద్యార్థులు పదో తరగతి లో మంచి మార్కులు ఉత్తీర్ణత సాధించడానికి జిల్లాలో పదవ తరగతి ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలవడానికి విద్యాశాఖ తో పాటు జిల్లా యంత్రాలను ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తున్నట్లు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయుల కృషితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ఎన్నికల అందరికి బాగా ప్రోత్సహిస్తే జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్ట వచ్చు అన్నారు. అందుకే ఈనెలజనవరి 20న తల్లిదండ్రులతో పదోతరగతి పరీక్ష రాసే విద్యార్థుల తల్లిదండ్రులతో బేటి కానున్నారు. ఈ భేటీ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు. విద్యార్థులు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో వనపర్తి జిల్లా నుండి 6903 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. ఇందులో ప్రభుత్వం జడ్పీ పాఠశాల. కేజీబీవీ. మోడ్రన్ గురుకుల పాఠశాల నుండి 4225 మంది పరీక్షలు రాయనున్నారు. ఏది ఏమైనా అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి తమ పిల్లల భవిష్యత్తు బాగుండటానికి విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తన వంతు కృషి చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. విద్యార్థులకు విద్యార్థినిలకు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కోషన్ వేసి ఆన్సర్ అడిగారు విద్యార్థులు విద్యార్థినిలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిరాలు. విద్యార్థులు, విద్యార్థినిలు. తదితరులు ఉన్నారు.

## శ్రీ సత్యసాయి పౌష్టిక ఆహారం అందజేత



**టీ మీడియా, జనవరి 19, వనపర్తి బ్యూరో :** శ్రీ సత్య సాయి ట్రస్ట్ వారు వివిధ పాఠశాలకు విద్యార్థులకు పౌష్టిక ఆహారంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు, పౌష్టిక పదార్థములు రాగి పిండి, బెల్లం ఎంఆర్పి అర్జున్ ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, తదితరులు పాల్గొనడం జరిగింది.